




ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని వినతి



ప్రజాశక్తి-నెల్లూరు: ప్రభుత్వ సర్వజన వైద్యశాల, మెడికల్ కాలేజీలో గత తొమ్మిది నెలలుగా విధులు నిర్వహిస్తున్న 31 మంది ఆప్కాస్ ఉద్యోగులకు తక్షణమే జీతాలు అందజేయాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్, లేబర్స్ అండ్ వర్కర్స్ జెఎసి డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమానికి హాజరైన యూనియన్ నాయకులు, ఉద్యోగులు జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ దృష్టికి వేతన సమస్యను తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ఉద్యోగుల వేతన సమస్యను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని భాషా ఆప్కాస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కలిసి పనిచేసుకోండి..!

జిల్లా నేతలకు సిఎం ఆదేశాలు



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన జిల్లా నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అందరూ కలిసి పనిచేసుకోవాలని, ఎవరి గురించి, దేని గురించి ఆలోచించొద్దని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా నేతలకు ఆదేశాలు జారీ చేశారు. ఎంఎల్‌సి ఎన్నికల తరువాత సోమవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 2024 ఎన్నికలకు దిశ, నిర్దేశం చేశారు. ఇటీవల ముగ్గురు ఎంఎల్‌ఎలు నెల్లూరు నుంచి పార్టీ వీడడం, మరికొందరు ఎంఎల్‌ఎలు పార్టీ మారుతారని ప్రచారం సాగుతుండడంతో ముఖ్యమంత్రి అందరితో ముక్కుసూటిగా మాట్లాడారు. తాను ఏ ఎంఎల్‌ఎను పోగొట్టుకోవాలని లేదని, మీ అందరూ గెలిచి మళ్లీ అసెంబ్లీకి రావాలనే నా తాపత్రయమని నేతలకు సూచించారు. నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుకున్న రాజకీయ పరిణామాలను ఉద్దేశించే ఎక్కువ సమయం మాట్లాడినట్లు తెలిసింది. కొందరు కావాలనే పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఎప్పటికప్పుడు వైసిపి సోషల్ మీడియా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 13 నుంచి నూతన పథకం ప్రవేశపెడుతున్నామని అది ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని చెప్పినట్లు తెలిసింది. అందరితో సమావేశం ముగిసిన తరువాత జిల్లా నేతలు సిఎంను కలిశారు. ముఖ్యనేతలతో కొద్దిసేపు మాట్లాడినట్లు తెలిసింది. పార్టీలో వెళ్లినవారిని గురించి ఆలోచించకుండా ఉన్నవారంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఎంఎల్‌సిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఎంఎల్‌సి మేరిగ మురళి పుష్పగుచ్ఛం అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వెలగపల్లి వరప్రసాద్ మేకపాటి విక్రమ్ రెడ్డిలు ఉన్నారు.

జగన్‌తోనే నాపయనం..!

దుష్ప్రచారం చేస్తున్నారు.. -మీడియాపై స్టేషన్‌లో ఫిర్యాదు



పోలీసు స్టేషన్‌లో మీడియాపై ఫిర్యాదు చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జగన్‌తోనే తన రాజకీయ పయనం ఉంటుందని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం తిరుపతి జిల్లా కోట పోలీసు స్టేషన్‌లో మీడియాపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టీడీపీనేత లోకేష్‌ను కలిసినట్లు సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో అసత్యాలు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఫేక్ న్యూస్‌లు పెట్టిన సోషల్ మీడియా వ్యక్తులపై ,కొన్ని పత్రికల ఫిర్యాదు చేశానని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు బనాయించిన భయప డిదిలేదని, అలాంటిది ఇప్పుడు తాను టిడిపిలో చేరుతానని చెప్పడం అవాస్తమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబానికి ఎన్నో పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. ఇటీవల జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన గెలుపునకు సహకరిం చకపోవడంతో ఎన్నికల్లో ఓటమితో మనస్థాపం చెంది అనంతరం జిల్లాలో పాదయాత్రలో ఉన్న టీడీపీ నేత లోకేష్ బాబు ను కలిసినట్లు కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో పలు పత్రికలలో అసత్యపు కథనాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపి, ఎమ్మెల్సీలకు ఇవ్వాల్సిన రాష్ట్ర కార్యదర్శి పదవీ జగన్ ఇచ్చారన్నారు. .2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తరువాత మా కుటుంబం పై సిఎం ప్రేమాభిమానాలు చూపి తన సతీమణి పేర్నాటి హేమ సుశ్మితను ఏపీ విత్తనాభివద్ధి సంస్థ ఛైర్మన్‌గా చేశారు. అదేవిధంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారు. దురదష్టవశాత్తు ఓటమి చెందన ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.2024లో జగనన్న ముఖ్యమంత్రి రెండోసారి చేసేందుకు తాను శక్తి వంచన లేకుండా కషిచేస్తానని తెలిపారు. ఈ జన్మలో జగన్‌ను వీడే ప్రసక్తే లేదన్నారు. తన కుటుంబానికి ఇన్ని అవకాశాలు ఇచ్చిన జగన్‌కు రుణపడి ఉంటామన్నారు. అధికార పార్టీలో పదవులు అనుభవిస్తున్న తాము వైసీపీని వీడి టీడీపీ లోకి వెళ్లేందుకు నారా లోకేష్ ను రహస్యంగా కలిసినట్లు సోషల్ మీడియా లో పలు పత్రికలలో అసత్యపు కథనాలు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



కందుకూరులో...

'పది' పరీక్షలు ప్రారంభం

-313 మంది విద్యార్థులు గైర్హాజరు

నెల్లూరు :పది పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పది పరీక్షలకు 27,708 మంది హాజరు కావాల్సి ఉండగా సోమవారం తొలి రోజు ప్రథమ సబ్జెక్టు తెలుగు పరీక్షకు 27,395 మంది (98.87 శాతం) హాజరయ్యారు. 313 మంది విద్యా ర్థులు గైర్హాజరైయ్యారని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాలో పది పరీక్షలు 172 కేంద్రాల్లో జరిగాయి. జిల్లాలోని ఎస్‌కెడి బాలికల పాఠశాల, ఎస్‌సిసిసిఐ మున్సిపల్ హైస్కూల్, ఆఎస్‌ఆర్ మున్సి పల్ హైస్కూల్, ప్రభుత్వ బాలిక హై స్కూల్, లిటిల్ ఎంజిల్స్ ప్రయివేట్ స్కూల్, కోవూరు లోని జెడ్‌పి బాలికల హైస్కూల్, విశిష్ట ఇంగ్లీషు మీడియం స్కూల్, ఎస్‌టి పాల్స్ హైస్కూల్ పరీక్షా కేంద్రాలను డిఇఒ గంగాభవాని తనిఖీ చేశారు.

కందుకూరు : 'పది' పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచి కందుకూరు బాలుర బాలికల పాఠశాల పరీక్షా కేంద్రాల వద్ద కోలా హలంగా కనిపించింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి నెలకొంది. పరీక్ష కేంద్రాలను స్థానిక తహాశీల్దార్ డి సీతారామయ్య తనిఖీ చేశారు.

వెంకటాచలం :మండలంలో సోమవారం నుంచి ప్రారంభమైన పది పరీక్షలకు ఆరు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పది పరీక్షలకు పది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ పార్థసారథి తెలిపారు. మండలంలో 8 జెడ్‌పి హైస్కూల్‌కు సంబంధించి ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించి మొత్తం 854 మంది విద్యార్థులకు గాను 844మంది విద్యార్థులు హాజరు కాగా పది మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిరక్షించాలి

-అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
-సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

కొత్తూరు, కల్లూరుపల్లి, వావిలేటి పాడు, కొరవారి కండ్రిక తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని, ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించి పంపిణీ చేయాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఖాళీ స్థలాలను కబ్జాదారుల నుంచి కాపాడి పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలంటూ విఆర్‌సి క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు పేదలతో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పేదలకు నివాస స్థలాలు పంపిణీ చేస్తున్నామంటూ చెబుతున్నప్పటికీ ఇప్పటికీ అనేక మంది పేదలకు నివాస స్థలాలు కేటాయించలేదన్నారు. టిడిపి ప్రభుత్వ హాయాంలో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో నిర్మించిన ఇళ్లు, టిడ్కో ఇళ్లకు సంబంధించి ఒక్క ఇంటిని లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇళ్ల స్థలాలు దక్కని ఎంతో మంది పేదలు, దళితులు అంబాపురం, కొత్తూరు ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకు న్నారన్నారు. అధికారులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ పోలీసుల సహాయంతో జెసిబిలతో ఆ గుడిసెలను కూల్చి వేశారన్నారు. దళితులను, పేదలను, వారికి అండగా నిలిచిన నాయకులను అరెస్టు చేశారన్నారు. ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు అందజే యాలన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య మాట్లాడుతూ అంబాపురం సర్వే నెం: 111/1/2/3/4/5/6లోని 12ఎ., కల్లూరుపల్లి సర్వే నెం: 08లోని 77ఎ.4సెం. వావిలేటిపాడు ప్రాంతంలోని ప్రభుత్వ ,పోరంబోకు భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పరిశీలించి సదరు స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జా చేయకుండా సదరు పేదలకు నివాస స్థలాలుగా ఇవ్వాలని కోరారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్ , రూరల్ కమిటీ సభ్యులు వీర్ల శ్రీనివాసులు, మాలకొండయ్య, నాగేశ్వర్‌రెడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి నరసయ్య, కాలేషా, మహిళా సంఘం నాయకులు వేమాలమ్మ, రాజీ పలువురు దళిత , నిరుపేదలు పాల్గొన్నారు.

కళ్యాణోత్సవంలో ' ఇంటూరి'

ప్రజాశక్తి -కందుకూరు

మండలంలోని దివివారిపాలెం గ్రామస్తుల ఆహ్వానం మేరకు సోమవారం సీతారాముల కళ్యాణోత్సవానికి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :వివిధ సమస్యలపై ప్రజల నుంచి స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావతం కాకుండా సంతప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్‌ఓ వెంకటనారాయణమ్మతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జడ్‌పి సిఈఓ బి. చిరంజీవి, డి ఆర్ డి ఎ, డ్వామా, ఏపిఎంఐపి , గహ నిర్మాణసంస్థ పిడిలు సాంబశివరెడ్డి, వెంకటరావు, శ్రీనివాసులు, వెంకట దాసు, పంచాయతీ రాజ్, జలవనుల శాఖ ఎస్‌ఈలు అశోక్ కుమార్, కష్ణమోహన్, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. వెంకటసుబ్బయ్య, డిటిసి చందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా సహకార శాఖ అధికారి తిరుపాల్ రెడ్డి ఉన్నారు.

సోషల్ మీడియా కార్యకర్తలకు సూచనలు

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి కార్యాలయంలో సోమవారం సోషల్ మీడియా కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా పని చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల సమాచారాన్ని వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, ఇకనుంచి పట్టుదలతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో కందుకూరులో టిడిపి ఘన విజయం సాధించేలాగా కృషి చేయాలని నాగేశ్వరరావు కోరారు. పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ రసూల్ బాషా ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా మాట్లాడారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ మాట్లాడారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిపోయిన వెంకటకష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, సాకినేని మనోజ్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన 11 కుటుంబాలు

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని ఉలవపాడుకు చెందిన 11 కుటుంబాల వారు ఆదివారం వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఉలవపాడుకు చెందిన వైసిపి నాయకుడు షేక్ ఖాదర్ బాషాతో పాటు మరో 10 కుటుంబాల వారు కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. నాగేశ్వరరావు వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారిని అన్ని విధాలుగా అండదండలు అందిస్తామన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ అమరనేని రాములు, బొడ్డు ప్రసాద్, రాచగర్ల శివకుమార్, పార్టీ రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర నెల్లూరు పార్లమెంట్ ఐ టి డి పి అధ్యక్షుడు షేక్ రసూల్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నగళ్ల హరిబాబు, ఉలవపాడు మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ మట్టేపు సురేంద్ర ఉన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'కృష్ణ చైతన్య' ఫస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు :విక్రమ్ సింహపురి యూనివర్సిటీ విడుదల చేసిన మూడవ సెమిస్టర్ ఫలితాలలో కష్ణ చైతన్య కళాశాల విద్యార్థులు అన్ని కోర్సుల్లోనూ గ్రూపులోను యూనివర్సిటీ టాప్ సాధించి విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఆర్.వి. కష్ణారెడ్డి పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులు బి.ఎస్.సి., బి.కాం., బి. బి.ఎ., బి.సి.ఎ., మూడవ సెమిస్టర్ లో యూనివర్సిటీ టాప్ మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల్లో యూనివర్సిటీ స్థాయిలో అత్యంత మార్కు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలతో అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ 8 మంది విద్యార్థులకు 99శాతం పైగా మార్కులు, అగ్రస్థానంలో నిలిచా రన్నారు. గణితంలో 257 మంది స్టాటటిక్స్ లో 144 మంది అకౌంట్స్ లో 28 మంది ఫిజిక్సో 34 మంది ఎలక్ట్రానిక్స్ లో 18 మంది కెమిస్ట్రీలో 8 ఫుడ్ టెక్ లో 5 మంది బయోటెక్ నలుగురు విద్యార్థులు నూటికి నూరు శాతం మార్పులు సాధించి యూని వర్సిటీ స్థాయిలో అద్భుతాన్ని సష్టించారని తెలిపారు. బి.సుధారాణి, అడ్మిన్ సి. రామాం జనేయులు రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.నాగయ్య, వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళ ఆత్మహత్యాయత్నం

పొదలకూరు : మండలంలోని చాటగొట్ల గ్రామానికి చెందిన పాలెపు అనసూయ అనే మహిళ సోమవారం ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. పోలీసుల వివరాల మేరకు గ్రామంలో ఆదివారం జరిగిన గొడవలో పెద్దమనుషుల సమక్షంలో మహిళపై అచ్చి ప్రభాకర్ చేయిచేసుకున్నారు. దీనిపై పొదలకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది. ఈ నేపథ్యంలో మనస్థాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి యత్నించింది. బంధువులు గమనించి వెంటనే పొదలకూరు లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించారు. అనంతరం జిజిహెచ్‌కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేద్దాం..!

ప్రజాశక్తి-నెల్లూరు : వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ,రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం యొక్క విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 5న కార్మిక , కర్షకులు చేపట్టిన చలో ఢిల్లీ పేరుతో మార్చ్ టు పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసేందుకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు ఢిల్లీకి బయలుదేరారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య ఆధ్వర్యంలో వందమంది వ్యవసాయ కార్మికులు ఢిల్లీకి వెళ్లారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఉండే నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఎంతో ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ కేంద్ర బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించి ఈ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ చట్టం వల్ల అనేకమంది వ్యవసాయ కార్మికులు గ్రామాల్లో ఉపాధి పొందుతున్నారని, ఉపాధి హామీ కూలీల పని దినాలు వంద రోజుల నుండి 200 రోజులకు పెంచాలన్నారు. కనీస వేతనం చట్టం ప్రకారం కార్మికులకు 26000 వేతనం ఇవ్వాలన్నారు.

'హ్యూమన్ రైట్స్' డైరెక్టర్‌గా రాధాకృష్ణ

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణానికి చెందిన కోటు రాధాకష్ణను హ్యూమన్ రైట్స్ నెల్లూరు జోనల్ డైరెక్టర్‌గా నియమిస్తూ యాంటీ కరప్షన్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా వారు రాధాకష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. హ్యూమన్ రైట్స్ నెల్లూరు జోనల్ డైరెక్టర్‌గా నియమించి పనిచేసేందుకు ఆవాకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా రాధాకష్ణకు ప్రముఖ న్యాయవాది సిహెచ్ నాగేంద్ర శర్మ ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు.



రాధాకృష్ణ

మద్యం మత్తులో యువకుడు హల్‌చల్

నెల్లూరు :మద్యం మత్తులో కలెక్టరేట్ సమీపంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి చేతిలో కత్తి పట్టుకోని హల్‌చల్ చేశాడు. సోమవారం స్పందన కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్న ఆలోచనతో అధిక సంఖ్యలో బాధితులు చేరుకున్నారు. మద్యం మత్తులో మునిగితేలుతూ కలెక్టరేట్‌కు వచ్చిపోయే వాహనాలకు అడ్డంగా నిలబడుతూ స్పందన కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న బాధితులను అడ్డు కుంటూ, నోటికి వచ్చినట్లు దుర్భాషలాడుతూ ఓ వ్యక్తి ప్రవర్తకు ప్రజలు భయాందోళనలకు గుర య్యారు. సమాచారం తెలుసుకున్న పోలీ సులు మద్యం మత్తులో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జితో ఇబ్బందులు

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని చాకిచెర్ల పంచాయతీ పరిధిలోని సుబ్బరాయుడు సత్రం దగ్గర, రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి వ్యతిరేకంగా గ్రామస్తులు చేపట్టిన ధర్నాలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొని సంఘీభావం తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామస్తులు కొప్పోలు రవి, గోరంట్ల వెంకటరావు, యనమల చిన్నోడు, గోపిశెట్టి రమణయ్య, చల్లగండ్ల శ్రీనివాసులు, ఎందోటి శ్రీనివాసరావు, సన్నెబోయిన సుబ్బారావు, పున్నేపల్లి రవి, మిరియం భాస్కర్, తోట కోటేశ్వరరావు, పాములపాటి వెంకటేశ్వర్లు, ఐటీడీపి కోఆర్డినేటర్ మట్టేపు సురేంద్ర ఉన్నారు.

ఆరోగ్య సంరక్షణకు చర్యలు

నెల్లూరు : వైద్య ఆరోగ్య సిబ్బంది విధి నిర్వహణలో తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్ఒ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య అధ్యక్షత వహించారు.ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తే మాతృమరణాలు, శిశు మరణాలు గణణీయంగా తగ్గించవచ్చుని ఆశాభావం వ్యక్తం చేశారు. డిపిఎంఒ డాక్టర్ హరిశ్చంద్ర సతీష్ ఉన్నారు.

మెగా డిఎస్‌సి ప్రకటించాల్సిందే..!

డివైఎఫ్ఐ డిమాండ్



ర్యాలీ నిర్వహిస్తున్న డివైఎఫ్ నాయకులు, నిరుద్యోగులు

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి నాయకులు పాదయాత్రల సందర్భంగా నిరుద్యోగ యువతకు చేసిన హామీల్లో భాగంగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసేందుకు ప్రభుత్వం తక్షణమే మెగా డిఎస్‌సి ప్రకటించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నగరంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిరుద్యోగ యువత భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్‌ఓను కలిసి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. వి రమణ మాట్లాడుతూ జిల్లాలో టిటిసి, బీఈడీ చేసిన అభ్యర్థులు దాదాపు 80 వేల మంది ఉన్నారన్నారు. వీరందరూ డిఎస్‌పి నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. 2019 నుంచి ఇప్పటిదాకా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసింహ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు పరమావధిగా పరిపాలన సాగిస్తున్నారే తప్ప ప్రభుత్వ శాఖల్లో ఖాళీలలను భర్తీ చేసేందుకు ఎటువంటి నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పాదయాత్ర సమయంలో యువతకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కండె కోటేశ్వరరావు, చైతన్య, జగదీష్, శేఖర్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ప్రజా ప్రతినిధుల ర్యాలీ

ప్రజాశక్తి -పొదలకూరు :సర్పంచ్‌ల పాలన ప్రారంభమై నేటికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ బస్టాండులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలక బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన విజయోత్సవ వేడుకల్లో భాగంగా భారీ కేక్ కట్ చేసి ప్రజాప్రతినిధులకు, వైసిపి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కాకాణి రమణారెడ్డి గార్డెన్స్ ప్రతినిధులు సోమా భాస్కర్, మలిశెట్టి శివశంకర్ పంచాయతీలో చెత్త తరలింపునకు సంబంధించి మరో ఆటో కొనుగోలు చేసేం దుకు రూ. 4 క్షల విరాళంగా అందజేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ రెండేళ్లలో చేపట్టిన అభివద్ధి పనుల గురించి వివరించారు. రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం బ్రహ్మయ్య, పంచాయతీ సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు సోమా అరుణ, పంచాయతి కార్యదర్శి షేక్ అల్లా బక్షు, మండల వైసిపి నాయకులు షేక్ అంజాద్, ఆకులూరు హేమంత్ కుమార్, దాదిబత్తిన భాస్కర్ రెడ్డి, ఖాదర్, వలంటీర్లు గుంటి భాస్కర్, బాలాజీ ఉన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చిరుధాన్యాలు తినడంపై దృష్టి సారించాలని స్త్రీ శిశుసంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు కె సునీత చెప్పారు. మండలంలోని పోలినేనిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ పోషకాహారం తీసుకోవాలన్నారు. ఎం లితవేష్, ఎస్‌కె రియాన్ అనే చిన్నారుల తల్లులకు బహుమతులు అందించారు. సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త ఎ అరుణ, కె క్రిష్ణకుమారి, ఎస్‌కె అమీనా, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

పోషకాహారంపై సూచనలు

ప్రజాశక్తి -కందుకూరు : అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని అంగన్‌వాడీ సూపర్వైజర్ ప్రభావతి పేర్కొన్నారు. కందుకూరు మండలం మాచవరం గ్రామంలో 3 అంగన్వాడి సెంటర్‌లో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచి పొట్లూరి లలిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సిరుధాన్యాలు పౌష్టికాహార విలువలు గురించి అవగాహన మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. ఏఎన్ఎం, అంగన్వాడి కార్యకర్తలు తల్లులు గర్భవతులు చిన్నారులు పాల్గొన్నారు.

నకిలీ ఓట్లు తొలగించాలి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గం ఓటరు జాబితాలో అక్రమాలను అరికట్టాలని, చనిపోయిన, దొంగ ఓట్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాటిని తొలగించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో, స్పందన కార్యక్రమంలో సూపరింటెండెంట్‌కు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం వినతి పత్రం అందజేశారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, పార్లమెంట్ కమిటీ నాయకులు గోచిపాతల మోషే ఉన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..!

పొదలకూరు :రాష్ట్రం తిరోగమ నానికి కారణమైన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, నాయకులు బక్కయ్య నాయుడు, బోగోలు భాస్కర్ రెడ్డి, జమీర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీహరి కాలనీ, అయ్యప్ప నగర్, చిట్టేపల్లి గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ నాలుగేళ్లలో అభివద్ధి లేకపోగా ఉన్న ఆస్తుల విధ్వంసమే పనిగా పెట్టుకున్నారన్నారు నిరుద్యోగ యువత ఆర్తనాదాలు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరడం లేదా? అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన 2.30 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. టిడిపి నాయకులు వెంపులూరు అరుణ, దార్ల ఆశీర్వాదం, కొమ్మి చిరంజీవి, పెంచలయ్య, గంగవరపు ఈశ్వర్ నాయుడు,కొంగి మస్తానమ్మ ,వెంకట రమణయ్య,బెల్లంకొండ మస్తాన్ నాయుడు, శీనయ్య ,ఖాదర్ బాషా, హజరత్, నాగయ్య, డేగ హరి నారాయణ ఉన్నారు.

ముగిసిన 'పోషణ పక్వాడ్'

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి గ్రామపంచాయతీ పరిధిలోని జిర్రావారిపాలెం అంగన్‌వాడీ సెంటర్‌లో సోమవారం చివరిరోజున నిర్వహించే పోషణ పక్షోత్సవాలకు సిడిపిఒ పద్మజ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలతో పాటు వారి ఆరోగ్యం పట్ల అత్యున్నత శ్రద్ధ వహిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ పక్షోత్సవాలు పథకం చిన్నారులకు మంచి విషయమని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ సేవలను అంగన్‌వాడీ కేంద్రాలకు అర్హులైన పిల్లలు అందరూ ఉపయోగించుకొని పిల్లలకు తగిన పోషకాలను అందించాలని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండేలా చూసు కోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ కృష్ణారెడ్డి, సచివాలయం మహిళా పోలీస్ ఉమా మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్స్ శ్రీలక్ష్మి, మాధవి, ఎఎన్‌ఎంలు, పద్మ, ఆశా వర్కర్లు ఇతరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక స్త్రీ శక్తి భవనంలో శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిని ఆధ్వర్యంలో పౌష్టిక వక్షోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ ప్రాజెక్ట్ అధికారిని పచ్చ లావణ్య మాట్లాడుతూ సిరుధాన్యాలు పౌష్టికాహార విలువలు గురించి అవగాహన మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. పోషక విలువలు గల ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు తదితర వాటితో పోషణ్ పక్వాడ లోగో ఏర్పాటు చేశారన్నారు. పిల్లలు పెరుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని గతంలో పెద్దలు జొన్న రాగులు సొద్దలు అధికంగా వాడి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేవారని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ శివ కల్పన మాట్లాడుతూ గర్భిణులు ప్రతినెలా పరిశీలించుకోవాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లో ప్రభుత్వం అందించే కౌశిక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం, బిట్ -2 ఎంపిటిసి షేక్ పెద్ద మస్తానీ, ఎపిఎం రంతుల్లా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శారదచ తేజస్వినిచ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక హిందూ స్కూల్లో అంగన్‌వాడీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు సిడిపిఒ మాదాసు పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలకు, చిన్న పిల్లలకు పోషకాహారం చాలా అవసరం అన్నారు. ఈ పోషకాహార అవగాహన కోసం నిర్వహించి గర్భిణులు, అంగన్వాడీలకు అవగాహన కల్పించామన్నారు. పోషణ పక్వాడలో అనేక రకాల పోషక ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హిందూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు, అంగన్వాడీలు, గర్భిణులు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి శ్రీదేవి చౌదరి జన్మదిన సందర్భంగా భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో సోమవారం భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి చౌదరి పుట్టినరోజు సందర్భంగా మంచి మనసుతో అనాథలను అభాగ్యులను ఆకలి తీర్చాలన్న మంచి మనసుతో ముందుకు వచ్చి ఆదరణ కేంద్రంలోని వారికి భోజనం అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆదరణ కేంద్రానికి మంచి మనసుతో సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం వ్యవస్థాపకురాలు కె.భవాని, కేంద్రంలోని సభ్యులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన సోమవారం ఎంపిడిఒ గోపి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మీ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ గ్రామ పరిధిలో ఉన్న సమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ఐ నాగార్జున రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఫీల్డ్ అసిస్టెంట్ నియామకంపై రాజకీయాలు

ప్రజాశక్తి-కొండాపురం : తన గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించమని అడిగితే అధికారులు రాజకీయాలు చేస్తున్నారని గానుగపెంట సర్పంచ్ మల్లికార్జున అన్నారు. సోమవారం ఆయన ఎంపిడిఒను కలిసి తమ గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ నియమించమని గత కొంతకాలంగా అడుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. అయితే ఎంఎల్ఎ దగ్గర నుండి లెటర్ తెస్తేనే ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం ఉంటుందని ఎంపిడిఒ అన్నారని సర్పంచ్ తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని ఆయన కోరారు.

పసుపును ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్ట ప్రాంత పసుపు రైతులు పండించిన పసుపు పంటను ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని బండగానిపల్లి సచివాలయం ఎదుట పసుపు రైతులతో ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమలో పసుపు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి మెట్ట ప్రాంత పసుపు రైతులను ఆదుకుందని, అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులు వ్యవసాయ శాఖ మంత్రి వెంటనే స్పందించి ఈ ప్రాంత పసుపు రైతులను ఆదుకోవాలన్నారు. అధిక వడ్డీలతో ఏకరాకి లక్ష పైగా ఖర్చు చేసి పండించిన పసుపు పంట కళ్ల ఎదుట ఉండడం రైతులను ఎంతో భాదిస్తుందని కుటుంబం భారమవుతున్న తరుణంలో ఎక్కువ రోజులు కొనుగోలు ప్రభుత్వం జాప్యంతో రోజులు గడుస్తున్నా రైతుకు ఆత్మహత్యలు శరణ్యం అవుతున్నాయని తెలిపారు. వెంటనే ఈ ప్రాంత రైతులను ఆదుకొని కుటుంబాలకు అండగా ప్రభుత్వం నిలవాలని నినాదాలు చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-అనంతసాగరం

కేంద్ర ప్రభుత్వం చేసే దుశ్చర్యలకు వ్యతిరేఖంగా జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసనకు మద్దతగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము హరిబాబు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలపక్షాన మాట్లాడే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటువేయడం ప్రతి ప్రజాగొంతుకను నులిమేయడమని విమర్శించారు. మోడీ చీకటి ప్రజారాజ్యం నుండి ప్రతిఒక్కరూ భారతీయ సంస్కృతిని దేశ ఔన్నత్యాన్ని రక్షించుకునేందుకు, స్వేచ్ఛ సౌభ్రాతృత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడుడుకొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కుల మతాలకు కొంగుకాయని పార్టీ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసి భిన్నత్వంలో ఏకత్వం కలిగిన పార్టీ కాంగ్రెస్ అని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యుజన అధ్యక్షులు మెంతెం రామకృష్ణారెడ్డి, షేక్ మస్తాన్, తానికొండ శేషయ్య, షేక్ కరిముల్లా, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.



నిరసన చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్

ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రజా సమస్యలపై వచ్చే వారికి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. సోమవారం మండలంలోని మారంరెడ్డిపల్లి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. హాజరు, మూమెంట్ రిజిస్టర్, సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతిఒక్క సచివాలయ సిబ్బంది పనివేళలలో సచివాలయంలో అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలని సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందరూ అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించాలని, సచివాలయంలో సేవలను పెంచాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా నాలుగు అంశాలకు సంబంధించి ఎస్‌డిజి సర్వే సకాలంలో పూర్తి చేయించాలని, ఆయుష్మాన్ భారత్ సర్వే పూర్తిచేసి పేదలకు వైద్య సదుపాయం కల్పించడానికి అందరూ కృషి చేయాలని, పెన్షన్ పంపిణీ పంపిణీ పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఖాదర్‌బాషా, గోవర్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాన్ని తొలగించాలని ఎస్‌విపాలెం గ్రామ సర్పంచ్ వెంగమ్మ పేర్కొన్నారు. సోమవారం స్పందన సందర్భంగా సోమవారం ఎస్‌విపాలెం సర్పంచ్, ఎంపిటిసి నరసింహ, సిద్ధనపాలెం గ్రామస్తులు కలిసి ఎస్‌విపాలెం పంచాయతీలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటిపై తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగోలు మండలం ఎస్‌విపాలెం పంచాయతీ సర్వేనెంబర్ 124 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇల్లు హైకోర్టులో పిటిషన్ వేశామని, హైకోర్టు వారు ఆర్డర్‌ను జిల్లా కలెక్టర్‌కు, తహశీల్దారుకు ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని అక్రమంగా నిర్మించిన ఇల్లును సోమవారం మరమ్మతులు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.సునీల్, జి.శ్రావణ్ కుమార్, కె.వెంకటకృష్ణ, ఈ.గోపిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-సంగం : పెత్తందారులతో కలిసి యానాదులను ఇబ్బం దులకు గురి చేస్తున్న సంగం తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలని, ఆయనపై ఎస్‌సి ఎస్‌టి కేసు నమోదు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు యానాదుల సంక్షేమ సంఘం నాయకులు వినతి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంగం మండలం చెర్లో వంగల్లు ఎస్‌టి కాలనీలో యానాదుల ఇళ్ల మధ్య పెత్తం దారుల పొలాలకు దారి ఇప్పించేందుకు తహశీల్దారు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు ఆయన యానాదులను ఇబ్బందులకు గురి చేస్తూ, కోళ్లను చంపేసి, ఇళ్లలోని నీరు బయటకు పోకుండా చేస్తున్నారన్నారు. రైతు తన పోలానికి దారి చూపా లని కోరినప్పుడు సర్వే చేయించి, రికార్డు ప్రకారం దారి ఉంటే చూపాలి, కానీ ఇందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు తిరి వీధి సతీష్ చంద్ర, కోశాధికారి యల్లంపల్లి రమేష్, చెంబేటి ఉష, ఆర్గనైజింగ్ సెక్రటరీ పుత్తూరు శ్రీనివాసరావు, యల్లపల్లి శీనయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరిజనులు

చిత్త శుద్ధితో పని చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు చిత్త శుద్ధితో పని చేసి గ్రామ సమస్యలను పరిష్కరిం చాలని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి తెలియ జేశారు. సోమవారం మండలంలోని మురగళ్ల సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి తగిన సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సర్వీసులను క్రమబ్ధీకరించి తగిన విధంగా పే స్కేల్స్ ఇచ్చి రెగ్యులర్ చేశామన్నారు. కాబట్టి అందరూ చిత్త శుద్ధితో పని చేసి ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించి ఈ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన కోరారు. సమావేశంలో పాల్గొన్న ఎంపిడిఒ సి.శ్రీనివాసులు ప్రసంగిస్తూ గ్రామంలో మొత్తం 119 సమస్యలు నమోదు కాగా 61 సమస్యలు పరిష్కరించామని మిగిలిన 58 సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంపిడిఒ కోరారు. గ్రామ సర్పంచ్ పువ్వాడి హరిత, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, వి.ఆర్.ఒ. ఖాజా రంతుల్లా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి కేతా వేణుగోపాల్

కమిషనర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు కమిషనర్ ఎం.రమేష్ బాబు సోమవారం విదేశీయానాం చేస్తున్న సందర్భంగా మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. తమకు అండదండగా ఉండి అన్ని కార్యక్రమాల్లో తగిన సలహాలు సూచనలు చేస్తూ మెప్మాను అత్యంత ముందుకు నడిపించుటలో కృషి చేసిన కమిషనర్ ఎం.రమేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. మెప్మా సిఒలు మాధవి, అబ్దుల్ అలీ బేగ్, ఆర్‌పిలు, టిఎల్ఎఫ్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలం లోని వాసిలి నుంచి వెంకట్రావు పల్లి వరకు రోడ్డు నిర్మాణానికి భూమిని ఇచ్చిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఇప్పటివరకు అందించకపోవడం అత్యంత దారుణమని రైతు సంఘం నాయకులు అన్నారు. సోమవారం ఈ విషయంపై తహశీల్దార్ లక్ష్మీ నరసింహంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నెల్లూరు – ముంబై రోడ్డు నిర్మాణం జరిగిన సమయంలో వాసిలి నుంచి వెంకట్రావుపల్లి వరకు రైతుల పట్టా భూములను ఆక్రమించి నష్టపరిహారం అందించలేదన్నారు. ఈ విషయమై పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పిదప వారి ఆదేశాల మేరకు మండల సర్వేయర్ ద్వారా సర్వే చేసి మూడు నెలలు సమయం దాటింది కానీ, సర్వేమ్యాప్ సర్వే నివేదికను రైతులకు ఇవ్వలేదని తెలియజేశారు. కాబట్టి తహశీల్దార్ ఈ విషయాన్ని జోక్యం చేసుకుని సదరు సర్వే వివరాలు రైతులకు ఇప్పించవలసిందిగా తహశీల్దార్ లక్ష్మీ నరసింహంను కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కృష్ణ మోహన్, ఎల్.కె ప్రసాద్, తదితరులున్నారు.

కూలింగ్ బాక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

మంచి నీరు కూలింగ్ బాక్స్‌ను ఎస్ఐ ఎన్.ప్రభాకర్ ప్రారంభిం చారు. సోమవారం స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో పోలీస్ పికెటింగ్ కంట్రోల్ రూమ్ వద్ద టెన్త్ 1985 బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కూలింగ్ బాక్స్‌ను ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు పాదాచారులు వాహనదారులు వడదెబ్బకు గురికాకుండా చల్లని మంచినీరు కూలింగ్ బాక్స్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకుని జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.



పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి తిక్కవరం క్లస్టర్‌కు చెందిన రైతులు 646పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 582బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 48పొగాకు బేళ్లను, అధిక బరువుతో ఉన్న 16పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలో ఎన్ఎస్ 07ఎన్ బి 26సి ఆర్ 15ఉన్నాయని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.200, కాగా కనిష్ఠ ధర రూ.183, సగటు ధర రూ.196.16 నమోదు కాగా, వేలంలో 8మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అలాగే అల్లూరులోని ఓ స్థానిక ప్రయివేటు డిగ్రీ కళాశాలలో సోమవారం 10వ తరగతి పరీక్షలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన పరీక్షలు పకడ్బంధీగా జరిగాయని తెలిపారు. 2 సెంటర్లలో విద్యార్థుల సంఖ్య 532 కాగా 9 మంది మాత్రమే గైర్హాజరయ్యారని వివరించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలు తీసుకువచ్చి విద్యార్థులకు అందించామన్నారు. ఆయా సెంటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచామన్నారు. ఇదిలా ఉండగా స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు మండుటెండలో నిరీక్షించారు. కనీసం నిలబడేందుకు నీడ లేకపోయినా దాదాపు ఉదయం 9:20 నుండి మధ్యాహ్నం 12:45 వరకు తమ పిల్లల కోసం ఎండలో నిలుచున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గతంలో ఒకే పరీక్షా కేంద్రం ఉండేది. ఈ ఏడాది పదవ తరగతి విద్యార్థులు ఎక్కువమంది ఉండడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధికారులు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రెండు కేంద్రాలలో 289మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటి రోజు 287 మంది పరీక్షకు హాజరు కాగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎస్ఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రత మధ్య జరుగుతున్నట్లు తెలియజేశారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్‌లు అనుమతులు లేవని రెండు పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : 10వ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలైన స్థానిక ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలుగు పేపర్ పరీక్ష నిర్వహించగా మొత్తం 287 మంది విద్యార్థులకు గానూ 277 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు, 10మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఇఒ మస్తాన్‌వలీ తెలిపారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నాలుగు సెంటర్‌లలో ప్రారంభమయ్యాయి. సోమవారం మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ నన్నూరి శీనయ్య, గండిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ ఎం వెంకటేశ్వర్లు, ఉదయగిరి ఏఆర్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ సుధాకర్, సెయింట్ మేరీస్ ప్రయివేటు ఉన్నత పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్ శ్రీనివాసులు పర్యవేక్షణలో తెలుగు ఉర్ధూ, సాన్‌స్క్రిట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. గండిపాలెం గురుకులంలో 121 మంది విద్యార్థులు గానూ 119 హాజరవగా, ఇద్దరు గైర్హాజరయ్యారు. 4 సెంటర్లు మొత్తం 563 మంది హాజరు కావాల్సి ఉండగా 561 మంది విద్యార్థులు హాజరు కాగా 2 గైహాజరయ్యారు. ఈ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంచి ఎస్ఐ ఎన్ ప్రభాకర్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షల సమయాలలో విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలను సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు మండలంలోని 172 మంది విద్యార్థులు ఆదర్శ పాఠశాలలోని సెంటర్‌కి కేటాయించగా 169 మంది విద్యార్థులు హాజరైనట్లు సెంటర్ చీఫ్ సూపర్డెంట్ ఎ.శ్రీను తెలియజేశారు. సెంటర్ డిఒగా ఎస్‌డి కరీముల్లా వ్యవహరిస్తున్నారు. 6వ తేదీ జరిగే హిందీ పరీక్షకు విద్యార్థులు అందరూ హాజరుకావాలని సిఎస్ శ్రీను తెలియజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఆత్మకూరులో ఐదు పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 783 మందికి గానూ 779 మంది హాజరయ్యారు. నలుగురు గైర్హాజరయ్యారు. ఐదు పరీక్ష కేంద్రాలు శ్రీమన్నారాయణ 162 మందికి గానూ 161 హాజరయ్యారు. గవర్నమెంట్ హైస్కూల్ 131 మందికి గానూ 131 హాజరయ్యారు. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ స్కూల్‌లో 172 మందికి 172 మంది హాజరయ్యారు. శ్రీనివాస స్కూల్లో 143 మందికి గానూ 141 హాజరయ్యారు. రెయిన్ బో స్కూల్ 175 మందికి గానూ 174 మంది హాజరైనట్లు అధికారులు తెలియజేశారు.

ప్రజాశక్తి-కొండాపురం : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపీ మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో155 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 153 మంది విద్యార్థుల హాజరయ్యారు. ఏపీ మోడల్ స్కూల్లో 174మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసిండగా 173మంది హాజరయ్యారు. మండలంలోని 9 జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఒక మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలతో పాటు ప్రయివేట్ స్కూలు సెంట్ జోసెఫ్ విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇటువంటి సంఘటనలు జరగకుండా కొండాపురం ఎస్ఐ ఎస్ కే ఖాజావలి బందోబస్తు నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం జెడ్‌పి హై స్కూల్ గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు అర్ధగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుని గదుల నెంబర్లు చూసుకుని, పరీక్షా కేంద్రంలోకి వెళ్లారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు తనిఖీ చేసి లోపలికి అనుమతించారు.

పరీక్ష కేంద్రంలో విద్యార్థుల ఇక్కట్లు

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రం నిర్వాహకుల అలసత్వం వల్ల విద్యార్థులు అవస్థలు పడాల్సి వచ్చింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు తమకు కేటాయించిన గదులలో కూర్చున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అపరిశుభ్ర వాతావరణం ఎక్కువగా ఉండి చెత్తాచెదారం రెండు పరీక్ష గదులకు మధ్యలో ఉండడంతో ఎవరో ఆ చెత్తను తగలబెట్టారు. ఆ చెత్తలో పాత బట్టలు, చెప్పులు, బూట్లు ఉండడంతో పొగ భారీ స్థాయిలో అలుముకుంది. ఆ పొగ పదో తరగతి పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులను గదుల్లోకి కమ్మేయడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. దాంతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రం నిర్వాహకులపై, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అదే పరీక్ష కేంద్రంలో తమ కుమార్తెను పరీక్ష రాయడానికి వదిలిపెట్టడానికి మర్రిపాడు మండల తహశీల్దార్ హేమంత్ కుమార్ అక్కడికి వచ్చారు. పరీక్షా కేంద్రంలోని గదులలో పొగ వల్ల పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు పడుతున్న అవస్థలను చూడలేక తహశీల్దార్ హేమంత్ కుమార్ స్వయంగా మంటలను, పొగను అదుపు చేసేందుకు నీళ్లను పోశారు. పాఠశాల మధ్యలో ఇంత చెత్తాచెదారంను ఉన్న పరీక్షలు వరకు పట్టించుకోని పాఠశాల సిబ్బందిపై విద్యార్థులు, తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

- పరీక్షల సమయంలో ఇబ్బంది ఉందన్న పది విద్యార్థుల

ప్రజాశక్తి-వరికుంటపాడు : తమకు బస్సు సౌకర్యం లేక పరీక్షల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పదవ తరగతి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని విరువూరు, కొండాయపాలెం, పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 100 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు ఉదయగిరి మండలంలోని గండిపాలెం ఎపి బాలుర రెసిడెన్సీ స్కూలు, గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి జెడ్‌పిహైస్కూల్ పరీక్ష కేంద్రాలకు అధికారులు నిర్ణయించిన పరీక్ష కేంద్రానికి హాజరవుతున్నారు. పరీక్ష కేంద్రానికి దాదాపుగా 12 కిలోమీటర్ల దూరం వ్యవధి ఉండటం వల్ల రవాణా సదుపాయం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు సౌకర్యం లేదని తమ తల్లిదండ్రులు ఒక్కొక్కరికి రూ.100 చెల్లించి, ఆటోలలో పంపించారని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తుందని, అలాగే తమ పిల్లల కోసం పరీక్షలు ప్రశాంతంగా రాసే విధంగా రవాణా సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తలిదండ్రులు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా రీజినల్ డిపో మేనేజర్ దృష్టికి తమ ఇబ్బందిని తెలియజేసే విధంగా చర్యలు తీసుకొని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
మూర్తింపేట గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

e-procurement Tender

NIT.NO.COE/477/2022-85 **Dated : 04-08-2022**

దేవాలయ అభివృద్ధి పనుల కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in website ను చూడగలరు.

ఇట్లు
ఆళ్ళ సాంబశివ రావు,
కార్యనిర్వహణాదికారి, సెల్: **99480 11815**

CHANGE OF NAME
I, NALLURU MADHU (Old Name) son of NALLURU RAMA MURTHY resident of D.No. 3-9-15, Kanyakaparameswari Temple Street, KAVALI Town, SPSR, Nellore Dist. A.P. hereby declare that I have changed my name as
NALLURU MADHU BABU
(New Name)
hereafter call all purpose in future.

IN THE COURT OF THE VII ADDL DISTRICT JUDGE : GUDUR
A.S. NO. 7 / 2021
1. Epuru Subba Reddy and 4 others ....Appellants
Vs
1. Epuru Anantha Padmanabha Reddy and others ......Respondents
Notice to respondents No.1,8,10,12 and 13
1. Epuru Anantha Padmanabha Reddy S/o Late Balarami Reddy, Gudluruvari Village, V. Satram Mandal, SPSR Nellore dt. (Respondent No.1)
2. Kapa Srinivasulu, S/o Venkata Subbaiah, Utukuru Village, Sydapuram Mandal, SPSR Nellore dt. (Respondent No.8)
3. Junju Sreenivasulu, S/o Pullaiah, Gudluruvari Village, V. Satram Mandal, SPSR Nellore dt. (Respondent No.10)
4. Ravun Hari, S/o Kodandarama Naidu, Nidigantipalem Village, V. Satram Mandal, SPSR Nellore dt. (Respondent No.12)
5. Narsineni Deepa @ Ravuru Deepa, D/o Kodandarama Naidu, Nidigantipalem Village, V. Satram Mandal, SPSR Nellore dt. (Respondent No.13)
Whereas the appellants preferred the appeal before the Hon'ble court challenging the Judgment and decree by the Hon'ble Senior Civil Judge's court in O.S.No. 227/2008 dt 17-02-2020. As such you are hereby summoned to appear before this court on 13-04-2023 at 10.30A.M either personally or through pleader and give answer any on behalf of you. If you are failed to attend before this Hon'ble court on the date specified above and the matter will be determined in you absence.
S. Gangi Reddy, M.A, B.L.,
Advocate for the appellants

మహారాజశ్రీ కావలి సీనియర్‌సివిల్ జడ్జివారి కోర్టులో..
I.A.No. 281 / 2022
O.S.No. 197 / 2012
Between:
మహ్మద్ ఫజులుద్దీన్ సాహెబ్ (Died)
మరియు వగైరాలు – పిటిషనర్లు/ప్రపోజ్డ్ వాదులు
Vs
అజీమున్నీసా బేగం (Died)
మరియు వగైరాలు – రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
To,
R12) **పఠాన్‌మొయిన్,** S/o **అస్లామ్,** A.S.పేట గ్రామం & మండలం, SPSR నెల్లూరు జిల్లా.
అనువారికి,
పైనంబరున మీపై పిటిషన్ దాఖలు చేసినందున యిందు విషయమై ఆక్షేపణలున్న **2023, ఏప్రిల్ నెల 18వ తేది ఉదయం 10.30గంటలకు** పై కోర్టులో హాజరై, కోర్టువారితో మనవి చేసుకొనవలెను లేని ఎడల మీపరోక్షముగా తీర్మానించబడును.
షేక్.రహిమాన్‌సాహెబ్, M.A.,M.L.,
పిటీషనర్ల అడ్వకేట్, కావలి.

మహారాజశ్రీ కావలి సీనియర్‌సివిల్ జడ్జివారి కోర్టులో..
I.A.No.282/2022
O.S.No.197/2012
Between:
మహ్మద్ ఫజులుద్దీన్ సాహెబ్ (Died)
మరియు వగైరాలు – పిటిషనర్లు/ప్రపోజ్డ్ వాదులు
Vs
అజీమున్నీసా బేగం (Died)
మరియు వగైరాలు – రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
To,
R12) **పఠాన్‌మొయిన్,** S/o **అస్లామ్,** A.S. పేట గ్రామం & మండలం, SPSR నెల్లూరుజిల్లా.
అనువారికి,
పైనంబరున మీపై పిటిషన్ దాఖలు చేసియున్నందున యిందు విషయమై ఆక్షేపణలున్న **2023 సం॥, ఏప్రిల్ నెల 18వ తేది ఉదయం 10.30గంటలకు** పై కోర్టులో హాజరై, కోర్టువారితో మనవి చేసుకొనవలెను లేని ఎడల మీపరోక్షముగా తీర్మానించబడును.
షేక్.రహిమాన్‌సాహెబ్, M.A.,M.L.,
పిటీషనర్ల అడ్వకేట్, కావలి.

మహారాజశ్రీ కావలి సీనియర్‌సివిల్ జడ్జివారి కోర్టులో..
I.A.No.283/2022
O.S.No.197/2012
Between:
మహ్మద్ ఫజులుద్దీన్ సాహెబ్, (Died)
మరియు వగైరాలు – పిటిషనర్లు/ ప్రపోజ్డ్ వాదులు
Vs
అజీమున్నీసా బేగం (Died)
మరియు వగైరాలు –రెస్పాండెంట్లు/ప్రతివాదులు
నోటీసు
To,
R12) **పఠాన్‌మొయిన్,** S/o **అస్లామ్,** A.S. పేట గ్రామం & మండలం, SPSR నెల్లూరు జిల్లా.
అనువారికి,
పైనంబరున మీపై పిటిషన్ దాఖలు చేసినందున యిందు విషయమై ఆక్షేపణలున్న **2023సం॥ ఏప్రిల్ నెల 18వ తేది ఉదయం 10.30గంటలకు** పై కోర్టులో హాజరై, కోర్టు వారితో మనవి చేసుకొనవలెను లేని ఎడల మీపరోక్షముగా తీర్మానించబడును.
షేక్.రహిమాన్‌సాహెబ్, M.A.,M.L.,
పిటీషనర్ల అడ్వకేట్, కావలి.

Before The IV Addl. Motor Accident Claims Tribunal: Nellore
M.V.O.P.No. 533 / 2022
Munaganti Chandana - Claimant
Vs
1. **Gunji Urmila** (Owner) and 2 others - Respondents
Notice
To,
R3. Gunji Prasad (Driver), S/o **Guravaiah,** residing at Sangam Village & Mandal, SPSR Nellore District.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే10-04-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
సి. భాస్కర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 89 OF 2021
Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Srikalahasti Rep., by its Legal Officer ..**Disputant**
And:
M. Aparanji & others ..**Opponents**
SUMMONS TO OPPONENTS NO. 6
To
6. T. Vasu, S/o T. Anandham Naidu, Residing at Chintapudi Village, Pellakura Mandal, Nellore District, Pin: 524129.
Sir's,
Please take notice that the above case is posted to 15-04-2023 for your appearance. You may appear either in person or through an advocate on 15-04-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 15-04-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI